# నవభూమి హైదరాబాద్

17 జనవరి,2025 శుక్రవారం|పేజీలు:5

www.epaper.navabhoomi.in




# ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు

- ❑ రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
- ❑ సభ్యుల మార్పులు, చేర్పులకు అవకాశం
- ❑ పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, జనవరి 16:** రాష్ట్రంలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, రైతు భరోసా వంటి పథకాలు అమలుకై ఈ నెల 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు అర్హులను గుర్తిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యమని, ఎలాంటి తారతమ్యాలు లేకుండా లబ్ధిదారులను అధికారుల బృందాలు పర్యటించి అర్హులను గుర్తిస్తాయని తెలియజేశారు. పేదవారు కన్న కల ఇందిరమ్మ ఇల్లు అని, పేదవారికి భారం కాకుండా ప్రభుత్వం అన్ని రకాల నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. తొలి దశలో సొంత స్థలాలు ఉన్నవారికే ప్రాధాన్యం ఇస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎవరైతే సొంత స్థలంలో ఉంటారో వారి ఇంటి ఫోటో తీసి యాప్ లో నమోదు చేస్తారని చెప్పారు. ఇందిరమ్మ ఇంటికి మొదటి విడతగా లక్ష రూపాయలు మంజూరు చేస్తారని, ఎవరు ఇంటిని వారే నిర్మించుకునే విధంగా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వివరించారు. ప్రజా పాలనలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిని గుర్తిస్తున్నారని తెలియచేసారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేయని వారు స్పెషల్ కౌంటర్ లో దరఖాస్తు చేసుకోవచ్చని, ఒకవేళ దరఖాస్తు చేసిన వారి కుటుంబ సభ్యులు మరణిస్తే వారి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు అదనంగా గదులు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపితే అందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలియచేశారు.

# స్కాపు దొంగలు

- ❑ స్కాపు దొంగలు నుంచి రూ.7లక్షల 64 వేలు నగదు స్వాధీనం
- ❑ రూ.7లక్షల విలువ చేసే, టన్ను కాపర్ స్కాపు ,3,చరవాణీలు స్వాధీనం
- ❑ 2 అశోక్ లీలాండ్ ట్రక్కుల విలువ రూ.4లక్షలు స్వాధీనం,వాటి విలువ రూ.18:64 లక్షలు
- ❑ నల్లురు నిందితులు అరెస్టు, ఓ నిందితుడు పరారీ





**కుత్బుల్లాపూర్ - జనవరి 16:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దొంగతనం కేసు వివరాలు వెల్లడించిన బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్.జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధి సుభాష్ నగర్ లోని ఓ స్క్రాప్ గోడౌన్ లో ట్రక్కుతో సహా రాగి కాపరర్ స్క్రాప్ ను దొంగిలించిన కేసును బాలానగర్ సీ,సీ ఎస్ జీడిమెట్ల పోలీసులు చేదించారు. సాంకేతిక పరిజ్ఞానం తో 5 గురు నిందితులను గుర్తించి ఈ రోజు ఉదయం షాపూర్ నగర్ లో నలుగురిని అదుపులోకి తీసుకొని విచారించగా వీరు పాత నేరస్థులుగా గుర్తించారు. వారి వద్ద నుండి 7లక్షల 64వేలు నగదు.7లక్షల విలువ గల ఒక టన్ను కాపర్ స్క్రాప్.3 చెరవాణిలు.2 అశోక్ లైలాండ్ ట్రక్కులువిలువ 4లక్షలు) స్వాదీనం వాటి విలువ 18.64 లక్షల అంచనా.ఈ నెల11 వ తేదీ న ఫిర్యాదు దారుడుగోపిరెడ్డి బాలకృష్ణ, స్క్రాప్ బిజినెస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్రక్కు తోసహా కాపర్స్క్రాప్ అపహరించారని పోలీసులకు పిర్యాదుచేసాడు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసిన జీడిమెట్ల పోలీసులు.నిందితులను ఈ రోజు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు సయ్యద్ ఫిరోజ్ మహమ్మద్ ఆలం అస్లాం ఖాన్ మహమ్మద్ గఫూర్ మరొకరు సోహైల్ పరారీ లో ఉన్నట్లు వీరిపై గతంలో హయత్ నగర్,పంజాగుట్ట లో సైతం దొంగ తనం కేసులు ఉన్నట్లు డి.సి.పి తెలిపారు.



# హాస్టల్‌లో ఒంటరిగా ఉన్న బీటెక్ విద్యార్థినిపై..



**హైదరాబాద్, జనవరి 16:** అబలలపై రోజు రోజుకు అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్నాయి. పోలీసులు ఎన్నో విధాలుగా రక్షణ కల్పిస్తున్నప్పటికీ ఏదో ఒక చోట యువతులు అత్యాచారాల బారిన పడుతూనే ఉన్నారు. ఆడపిల్లలను ఇంటి నుంచి బయటకు పంపాలంటే తల్లిదండ్రులు భయపడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. తాజాగా హైదరాబాద్‌లో మరో యువతి.. కామాంధుడికి ఆఘుడాలకు బలైపోయింది. ఉజ్వల భవిష్యత కోసం ఇంటిని వదిలి, తల్లిదండ్రులను వదలి దూరంగా ఉంటూ చదువుతున్న బీటెక్ చదువుతున్న విద్యార్థినిపై అఘాయిత్యానికి పాల్పడ్డాడో కామాంధుడు. నగరంలోని ఇబ్రహీంపట్నంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఇంజనీరింగ్ విద్యార్థినిపై డ్రైవర్ అత్యాచారానికి పాల్పడిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. హాస్టల్‌లో దూరి గదిలో ఒంటరిగా ఉన్న బీటెక్ విద్యార్థిపై అత్యాచారానికి పాల్పడ్డాడు డ్రైవర్. విషయం తెలిసిన పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని విద్యార్థినిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా.. ఇబ్రహీంపట్నం అత్యాచార ఘటనకు సంబంధించిన వివరాలను పోలీసులు మీడియాకు తెలియజేశారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక అత్యాచారం కేసు నమోదైందన్నారు. మధ్యాహ్నం12:38 నిమిషాలకు డయల్ హండ్రెడ్ ద్వారా సమాచారం అందిందన్నారు. బాధితురాలు మంగల్‌పల్లి లోని ఓ హాస్టల్లో ఉంటూ బీటెక్ మొదటి సంవత్సరం చదువుతోందని. సెమిస్టర్ ఉండటంతో హాస్టల్లో ఉంటూ ప్రిపేర్ అవుతోందని తెలిపారు. రాత్రి 11 గంటల సమయంలో బాధిత బాలిక గదిలో ఒంటరిగా ఉందని. అదే సమయంలో డ్రైవర్‌గా పనిచేస్తున్న అజిత్ ఆమె గదిలోకి చొరబడ్డాడని తెలిపారు. బలవంతంగా ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడని. అనంతరం అతడు అక్కడి నుంచి పరారైనట్లు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశామని. నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. బాధితురాలిని వైద్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించామని పోలీసులు పేర్కొన్నారు.

# షేక్‌పేట్‌లో అగ్నిప్రమాదం



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** షేక్ పేట్‌లో అగ్నిప్రమాదం జరిగింది. జుహి ఫెర్టిలిటీ సెంటర్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. పక్కనే ఉన్న ఆకాశ్ స్టడీ సెంటర్‌కు మంటలు వ్యాపించాయి. అదే బిల్డింగ్‌లో గ్రౌండ్‌ఫ్లోర్‌లో రిలయన్స్ ట్రెండ్స్ షో రూం ఉంది. గ్రౌండ్ ఫ్లోర్ వైపు మంటలు వ్యాపిస్తున్నాయి. దట్టంగా పొగ అలుముకుంది.. అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

**రంగారెడ్డిలో టిప్పర్ లారీని ఢీకొన్న బైక్..**

రంగారెడ్డి: రంగారెడ్డి జిల్లాలోని మైలార్‌దేవ్ పల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పల్లెచెరువు వద్ద టిప్పర్ లారీని బైక్ ఢీ కొట్టింది. బైక్‌పై ప్రయాణిస్తున్న భార్య, చిన్నారి స్పాట్‌లోనే చనిపోయారు. అతని భార్య రుక్సానా బేగం, 3 సంవత్సరాల సిఫా అక్కడికక్కడే మృతిచెందగా, అజీమ్ అతని కుమారుడు ముజమిల్‌కు తీవ్రగాయాలయ్యాయి. కళ్ల ముందే భార్య, కూతురు చనిపోవడంతో భర్త తల్లడిల్లిపోయాడు. వారిని హుటాహుటిన స్థానిక ఆస్పత్రికి తరలించారు. టిప్పర్ లారీని ఓవర్ టేక్ చేసే క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. లంగర్ హౌజ్ నుంచి మైలార్‌దేవ్‌పల్లి మీదుగా ఫలక్‌నామా వెళ్తుండగా ఈ సంఘటన జరిగింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## చందానగర్‌లో ది ఫుడ్ ప్లానెట్

### ప్రారంభించిన పీఏసీ చైర్మన్ గాంధీ





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, జనవరి 16:** చందానగర్ డివిజన్ పరిధిలోని చందానగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ది ఫుడ్ ప్లానెట్ రెస్టారెంట్ అండ్ బేకర్స్ గురువారం సాయంత్రం ప్రారంభమైంది. నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి, నారాయణ్ ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి, ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, పుష్ప నగేష్ యాదవ్, సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింహులు యాదవ్ లతో కలిసి పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. భోజన ప్రియులకు రుచి, శుచి, శుభ్రతతో కూడిన తాజా ఆహారాన్ని అందించాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహమూద్ బేగ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, అన్వర్ షరీఫ్, అక్బర్ ఖాన్, సాజిద్, సుభాని, శ్రీనివాస్ రాజు, అంజద్ పాషా, చిలకమర్రి సందీప్ రెడ్డి, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు

## ముప్పు రాంరెడ్డిని కలసిన తటాకం నారాయణ శర్మ



**నాగారం,జనవరి16,(నవభూమి న్యూస్):** కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ తటాకం నారాయణ శర్మ గురువారం కీసర మండలం మాజీ జెడ్పీటిసి ముప్పు రాంరెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారిని గౌరవ సూచికగా శాలువాలతో సన్మానించి దేవాలయం క్యాలెండరు ను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు జిల్లా ఇంచార్జి అధ్యక్షులు డా.ఎస్ మల్లారెడ్డి ని సంక్రాతి సందర్బంగా వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బౌరంపేట్ బీజేపీ నాయకులు

# జనవరి 26 నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు

### ■ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి





**హైదరాబాద్, జనవరి 16, నవభూమి ప్రతినిధి-** : మేడ్చల్ : జనవరి 26 రిపబ్లిక్ దినోత్సవం నుండి రాష్ట్రంలో రైతులకు ఎకరాకు రూ 6 వేల రైతు భరోసా, అర్హులైన ఇళ్ల స్థలం ఉన్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల ఇచ్చే కార్యక్రమాలను ప్రభుత్వం అమలుపరుస్తుందని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలో రూ.

44 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తో ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ దీపిక నర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ వజ్రేష్ యాదవ్ తో కలిసి కేంద్ర మాజీ మంత్రి దివంగత నేత సూదిని జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. రూ. 38 కోట్ల అమృత్ పథకం నిధుల తో 5 మంచినీటి ట్యాంకులు, రూ. 6

కోట్ల నిధులతో అంతర్గత సిసి రోడ్డు యూజీడీలు, రూ. 25 లక్షల నిధులతో తుమ్మ చెరువు కట్టకు కంచె తదితరాలను చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 26 నుండి సీఎం రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారెంటీలలో ఎకరాకు 6000 రూపాయల రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు తదితర కార్యక్రమాలను అమలు చేయబోతున్నా మనీ మహేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం లో సాగుతున్నా యని మహేందర్ రెడ్డి వెల్లడించారు.

# ప్రజలను మోసం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి: మాజీ మంత్రి ఆరోపణ



**హైదరాబాద్, జనవరి 16, నవభూమి ప్రతినిధి-** అబద్ధాలు చెప్పి కాలం గడుపుతున్న సీఎం రేవంత్ రెడ్డి. తెలంగాణ తరహాలో ఢిల్లీ ప్రజలను కూడా మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు 13 నెలల కాలంలో రేవంత్ రెడ్డి తీరు నోరు తెరిస్తే అబద్ధాలు..అడుగువేస్తే మోసాలు .సోనియాగాంధీ గొప్ప నాయకురాలు అని ఇవాళ ఢిల్లీలో అంటున్న రేవంత్ రెడ్డి... గతంలో బలిదేవత అన్న సంగతి తెలంగాణ సమాజం మొత్తానికి తెలుసు .2004 లో హామీ ఇచ్చి తెలంగాణ ఇవ్వకుండా ఆలస్యం చేసి వేలాది తెలంగాణ బిడ్డల చావుకు సోనియాగాంధీ కారణం అని రేవంత్ రెడ్డి గతంలో విమర్శించారు .రాహుల్ గాంధీ నాలుగు నెలలుగా అపాయింట్ మెంట్ ఇవ్వడం లేదని రాహుల్ గాంధీ దృష్టిలో పడటానికి ఇవాళ రేవంత్ సోనియాను పొగుడుతున్నారు .వంద రోజుల్లో అమలు చేస్తామన్న హామీలు 400 రోజులైనా నెరవేరలేదు ..ఏ ఒక్క హామీ కూడా సంపూర్ణంగా అమలు చేయలేదు .మహారాష్ట్ర ఎన్నికల్లో రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను ప్రజలు నమ్మలేదు,అందుకే రేవంత్ రెడ్డి ప్రచారం చేసిన అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించారు .మహారాష్ట్ర తరహాలోనే ఢిల్లీ ప్రజలు కూడా కాంగ్రెస్ కు గుణపాఠం చెబుతారు .మహిళలకు నెలకు 2500,తులం బంగారం, నిరుద్యోగ భృతి,స్టూడెంట్ కార్డు ఇలా ఇచ్చిన ఏ హామీలు అమలు కాలేదు మేము తెలంగాణ లో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాము అని ఢిల్లీ లో చెబుతున్న రేవంత్ రెడ్డి ..మీ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన నోటిఫికేషన్లు ఎన్నో చూపాలి .రుణమాఫీ అన్నావు 30 శాతం అమలు కాలేదు

రైతు భరోసా ఊసే లేదు. సంక్రాంతికి అన్నారు సంక్రాంతి కూడా అయిపోయింది. రాష్ట్రంలో రేవంత్ రెడ్డిని నమ్మే వాళ్ళు ఎవరూ లేరు ..తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి వైఖరిని గమనించాలని ఢిల్లీ ప్రజలను కోరుతున్నాను చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా,బాధ్యత గల నాయకుడిగా కేటీఆర్ ఈడీ విచారణకు వెళ్లారు. ఇది అక్రమ కేసు ఇందులో నయా పైసా అవినీతి జరగలేదని కేటీఆర్ మొదట్నుంచీ చెప్తున్నారు ..రేవంత్ రెడ్డి కక్షతో అక్రమ కేసు బనాయించి ఇబ్బంది పెట్టినా. విచారణ సంస్థలకు కేటీఆర్ పూర్తి సహకారం అందిస్తున్నారు. ఈడీ కార్యాలయం వద్ద పోలీసులు అత్యుత్సాహంతో కొందరు బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేశారు. పోలీసులు రేవంత్ రెడ్డి చెప్పినట్టు కాకుండా చట్టానికి లోబడి పని చేయండి లేకుంటే అన్ని రోజులు ఒకేలా ఉండవని సూచిస్తున్నా .ఫార్ములా ఈ కార్ రేస్ కేసు కేటీఆర్ పై రేవంత్ రెడ్డి కక్ష తో పెట్టిన ఒక అక్రమ కేసు . హైదరాబాద్ ప్రతిష్ఠ కోసం ఫార్ములా-ఈ రేసు విషయంలో కేటీఆర్ గతంలో నిర్ణయం తీసుకున్నారు .ఈ కార్ రేస్ లో ప్రతి రూపాయికి లెక్క ఉంది ఎక్కడ అవినీతి జరుగలేదు. 42 కోట్లు ప్రభుత్వ ఖాతా నుండి బదిలీ అయ్యాయి. ఎందరో ప్రముఖులు ఈ రేసు ను ప్రశంసించారు. ఈ మోబిలిటి రంగంలో ప్రపంచ దృష్టిని హైదరాబాద్ ఆకర్షించింది .రెండో సారి రేసు జరగకుండా సీఎం రేవంత్ రెడ్డి రద్దు చేయడంతో రాష్ట్రానికి నష్టం జరిగింది .కేసు పెట్టాల్సి వస్తే సీఎం రేవంత్ రెడ్డిపై కేసు పెట్టాలి .ఈడీ, కేంద్ర దర్యాప్తు సంస్థలు ముఖ్యమంత్రిని విచారణ చేయాలి .మొదట్నుంచీ చెబుతున్నట్లే కాంగ్రెస్, బీజేపీ నేతల అసలు రంగు బయట పడుతోంది .కేటీఆర్ ను టార్గెట్ చేసి కాంగ్రెస్, బీజేపీ నేతలు ఒకే రకంగా మాట్లాడుతున్నారు .కాంగ్రెస్ బిజెపి ఒకరినొకరు ప్రేమించు కుంటున్నారు .వారిది అజబ్ ప్రేమ్ కి గజబ్ కహానీ .కేటీఆర్‌పై ఏసీబీ అక్రమ కేసు బనాయించగానే కాంగ్రెస్ మంత్రులు,ఎమ్మెల్యేలు క్యూ కట్టి మరీ ఆయన్ని అరెస్ట్ చేయాలని అంటున్నారు. కాంగ్రెస్ నాయకులు ఏసీబీ ని ప్రభావితం చేస్తున్నారా ? డైరెక్ట్ చేస్తున్నారా ? .కాంగ్రెస్ నాయకులు మాట్లాడిన దారిలోనే బిజెపి నాయకులు కూడా కేటీఆర్ ని అరెస్ట్ చేయాలని అంటున్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్,బిజెపి ఎంపీలు ఈడీని ప్రభావితం చేస్తున్నారా? .రేవంత్ రెడ్డి పగలు అంతా కాంగ్రెస్ తో రాత్రి బీజేపీతో సంసారం చేస్తున్నాడు..బీజేపీ కార్యాలయంపై దాడి విషయంలో వెంటనే స్పందించిన పీసీసీ అధ్యక్షుడు. బీఆర్ఎస్ కార్యాలయాలపై దాడుల గురించి ఎందుకు స్పందించడం లేదు? .పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో రాజ్యాంగంలో ఉన్న ప్రతి అవకాశాన్ని బీఆర్ఎస్ ఉపయోగించుకుంటుంది .తనది కాంగ్రెస్ పార్టీ అని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ అధికారికంగా ప్రకటించారు .సంజయ్ పై సభాపతి ప్రసాద్ కుమార్ అనర్హత వేటు వేయాలి .రేవంత్ రెడ్డికి తన పాత మూలాలను మర్చిపోలేక పోతున్నారు, పదేపదే గుర్తు చేసుకుంటున్నారు .కేటీఆర్ ఉద్యమ కారుడు, ఉద్యమ కారుని రక్తం పంచుకొని పుట్టిన బిడ్డ,పోరాట పటిమ కల నాయకత్వం కలవాడు. మీరెన్ని కేసులు పెట్టినా మీ పిట్ట బెదిరింపులకు కేటీఆర్ భయపడే రకం కాదు .మాకు న్యాయ వ్యవస్థపై పూర్తి నమ్మకం ఉంది మీ కుట్రలను ఛేదించుకొని కడిగిన ముత్యం లా కేటీఆర్ బయటకు వస్తారు...రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారెంటీలు,13 హామీలు 420 వాగ్దానాలు అమలు అయ్యేదాక తెలంగాణ ప్రజల పక్షాన కేసీఆర్ సైనికులుగా కేటీఆర్,మేము పోరాడుతూనే ఉంటాం..మీ వైఫల్యాలను ప్రజలలో ఎండగడుతూనే ఉంటాము

# సంజయ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

### ■ సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ డిమాండ్

**ఖమ్మం రూరల్, నవభూమి, జనవరి 16:** ఖమ్మం రూరల్ మండలం, ఖమ్మం నగర శివారులో గల రాజీవ్ గృహకల్ప ఏరియాలో అదృశ్యమైన యువకుడు సంజయ్ కుమార్ మృతి పై సమగ్ర న్యాయ విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించేందుకు పోలీస్ శాఖ ప్రయత్నం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్, బందెల వెంకయ్య డిమాండ్ చేశారు. గురువారం రాజీవ్ గృహకల్పలోని మృతుడి ఇంటికి వెళ్లి సంజీవ తల్లిదండ్రులను కుటుంబాన్ని వారు పరామర్శించారు. సంజయ్ తల్లిదండ్రులతో మాట్లాడి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. చేతికొచ్చిన కొడుకును కోల్పోయిన పుట్టెడు దుఃఖంలో ఉన్న సంజయ్ తల్లిదండ్రులను ఓదార్చారు. అనంతరం వారు మాట్లాడుతూ కాలవ కట్ట అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని, వివిధ ప్రాంతాల నుంచి వచ్చి గంజాయి, మద్యం, తదితర మత్తు పానీయాలను సేవించడం లాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని, వీధిలైట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు. తక్షణమే ఈ సంఘటనపై సమగ్ర విచారణకు ప్రత్యేక అధికారితో విచారణ జరిపించి, ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# 19న ప్రధాన చిత్తారమ్మ దేవి జాతర

- జాతరకు ముస్తాబైనా చిత్తారమ్మ దేవి ఆలయం
- 50.వ స్వర్ణోత్సవాలు
- జాతరకు వచ్చే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ
- చిత్తారమ్మ జాతరకు సికింద్రాబాద్,హైదరాబాద్ నుంచి ప్రత్యేక బస్సులు నడుపనున్న ఆర్టీసీ అధికారులు







**కుత్బుల్లాపూర్ - జనవరి 16: (నవభూమి ప్రతినిధి)-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారంలో వెలిసిన చిత్తారమ్మ దేవి అమ్మవారి జాతర 50వ బ్రహ్మోత్సవాలు గా వేడుకలుగా జరగనున్నాయి. 50 సంవత్సరాలుగా ఏటేటా జరుగుతున్న అమ్మవారి జాతర. అంచలంచెలుగా ఎదిగి 50వ జాతర బ్రహ్మోత్సవానికి ఆలయం ముస్తాబయింది. చిత్తారమ్మ దేవి అమ్మవారి జాతరకు ఓ ప్రత్యేకత ఉంది. భక్తులకు వరాలు ఇచ్చే తల్లిగా, కోరిన కోర్కెలు తీర్చే దేవతగా భక్తుల ఆరాధ్య దైవంగా అమ్మవారు నిత్య పూజలు అందుకుంటుంది. చిత్తారమ్మ దేవి అమ్మవారి జాతర ప్రతి ఏటా ఉత్తరాయన పుణ్యకాలంలో జరుగడం విశేషం. మకర సంక్రాంతి తర్వాత జరిగే అమ్మవారి జాతరకు ఎంతో ప్రాముఖ్యత, పవిత్రత ఉంది. ప్రధాన జాతరకు వారం రోజులు ముందేజాతరప్రారంభంకానుంది.మరోవారం కొనసాగ నుంది.గతంలో ఎక్కువగా వ్యవసాయదారులు ఉండడంతో అమ్మవారి జాతరకు ఎద్దుల బండ్లపై జాతరకు తరలి వచ్చేవారు, కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ పరిసరాల్లో వంటలు చేసి అమ్మవారికి బోనంసమర్పించి, బంధుమిత్రులకు పెట్టి వారు తినేవారు.. అయితే రాను రాను కాంక్రీట్ జంగల్ గా గాజుల రామారం మారడంతో. ఖాళీ ప్రదేశాలు కరువయ్యాయి. అమ్మవారి మీద భక్తితో పెద్ద సంఖ్యలో భక్తులు జాతరలో పాల్గొనడం విశేషం. వసతులు సక్రమంగా లేకపోయినా, స్థలం దొరకకపోయినాసరే అమ్మవారి జాతరలో పాల్గొనడం అమ్మవారిని దర్శించుకోవటమే భక్తుల కోరిక కొన్ని జాతరలు మారుతున్న కాలం ప్రకారం తగ్గుముఖం పడుతున్నాయి. గాజులరామారం చిత్తారమ్మ దేవి అమ్మవారి జాతర మాత్రం రోజురోజుకు పెరుగుతూ భక్తులకు కొంగు బంగారంగా మారింది. ఈ జాతర రోజులు పూర్తిగా ఆలయ పరిసరాలన్నీ గ్రామీణ వాతావరణా న్ని సంతరించుకుంటాయి. ఆలయంలో జరిగే విశేష కార్యక్రమాలతో పాటు ఆలయ పరిసరాల్లో ఎటు చూసినా అనేక దుకాణాలు, ఏర్పాటు కావడం, వీటితోపాటు ఆట వస్తువులు కూడా ఏర్పాటు చేస్తారు. ప్రత్యేక ఆకర్షణగా జైంట్ విల్. రంగులరాట్నం. జాతరలో ప్రధాన ఆకర్షణగా నిలువనుంది. రంగులరాట్నం ఎక్కితేనే జాతరకు వెళ్లినంత సంబరం. ఆలయానికి ఏ వైపు చూసినా రంగురంగుల విద్యుత్తు తోరణాలు ఆలయంలో పూజలు ఎటు చూసినా జాతర హంగామా.



జాతరలో ప్రధానంగా అమ్మవారి ఊరేగింపు అంటే పలహారం బండి ఊరేగింపు, జాతరలో ప్రధాన ఘట్టం. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు స్థానికులే కాకుండా ఇతర జిల్లాల ,రాష్ట్రాలను నుంచి భారీగా భక్తులు తరలివస్తారు. మరో ఘట్టం భవిష్యవాణి, ఆ తర్వాత గావు ఇలా ఒకటేమిటి అడుగడుగునా ఆకర్షణలే, ప్రత్యేక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకో ను న్నాయి. మరోవైపు సంస్కృతిక కార్యక్రమాలు. జాతరలో రోజుకు ఒక కార్యక్రమం భక్తులను అలరించ ను న్నాయి. బోనాల ఊరేగింపు. జాతరలో ప్రత్యేక ఆకర్షణగా జరగనుంది. వివిధ ప్రాంతాల నుండి భక్తులు అమ్మవారికి నైవేద్యంగా వం డిన వంటను ప్రత్యేకంగా అలంకరించిన పాత్రలో పెట్టి ఊరేగింపుగా డబ్బు చప్పుళ్లతో పోతరాజుల విన్యాసాలతో అంగరంగ వైభవంగా భారీగా తరలివచ్చే ఆ భక్తుల సమూహాన్ని చూసేందుకు రెండు కళ్ళు చాలవంటే అతిశయోక్తి కాదు. ఆ భక్తులు ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి నైవేద్యం అప్పగించడం, అమ్మవారిని దర్శించుకోవడం జరుగుతుంది.చిత్తారమ్మ దేవి అమ్మవారి జాతర ముగింపు కార్యక్రమంలో భాగంగా భక్తులు అమ్మవారికి సమర్పించిన వడి బియ్యాన్ని ప్రసాదంగావండి భక్తులకు పంచిపెట్టడం జరుగుతుంది. ప్రత్యేకంగా వండిన ఈ అమ్మవారి ప్రసాదం కోసం వివిధ ప్రాంతాల నుండి భారీగా భక్తులు తరలివస్తారు. వీరికి ప్రత్యేక ఏర్పాట్లు చేయడం కూడా జరుగు తుంది. అంచలంచెలుగా ఎదిగి 50వ జాతర బ్రహ్మోత్సవాలకు చేరింది చిత్తరమ్మ అమ్మవారు. ఏర్పాట్లు కూడా అదే తరహా లో జరుగుతున్నాయి. అమ్మవారి జాతరలో ఏ లాంటి సమస్యలు తలెత్తకుండా పోలీసులు తగిన



చర్యలు చేపట్టగా, జిహెచ్ఎంసి అధికారులు, ఆరోగ్య సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా పలు చర్యలు తీసుకోవడం జరుగుతుంది..ఎప్పటిలాగే ఈ సంవత్సరం గాజుల రామారం చిత్తారమ్మ దేవి అమ్మవారి జాతర 50వ బ్రహ్మోత్సవంగా ఉత్తరాయణ పుణ్యకాలంలో జనవరి 19, న ప్రధాన మహా జాతర జరగనుంది. .చిత్తారమ్మ దేవి అమ్మవారి ఆలయ నిర్వాహకులు, చైర్మన్ కూన అంతయ్య గౌడ్.జాతర గురించి మాట్లాడుతూ. ఆలయ కమిటీ సభ్యులు, భక్తుల సహకారంతో చిత్తారమ్మ దేవి అమ్మవారి జాతర ప్రతి ఏటా ఘనంగా జరుపుతున్నామని, భక్తుల, దాతల సహకారంతోనే ఆలయ అభివృద్ధిని జరుపుకున్నామని ఈసారి కూడా అమ్మవారి దయతో 50వ జాతర బ్రహ్మోత్సవాలు భారీగా జరిపేందుకు ఏర్పాటు చేస్తున్నామని, భక్తులందరూ సహకరించి అమ్మవారి జాతర బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు




## ప్రపంచ సాంకేతిక విప్లవానికి విద్యార్థులను సారథులుగా తీర్చిదిద్దాలి



**కీసర, జనవరి 16,(నవభూమి న్యూస్):** ప్రపంచంలో సాంకేతిక విప్లవం కొనసాగుతుందని అందులో విద్యార్థులను సారథులుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత కళాశాలలపై ఉంది. ఈ సాంకేతిక మార్పులతో విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలతో పాటు వారిలోని అంతర్గతంగా ఉన్న ఇతర నైపుణ్యాలను కూడా ప్రోత్సహించే విధంగా అవసరమైన కార్యక్రమాలు నిర్వహించి వారిని సమాజ అభివృద్ధిలో భాగం చేయాలని హితవు పలికారు. ఎం ఓ ఈ ఎఐసిటిఇ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇన్వెస్టర్ నెట్వర్క్ కార్యక్రమం కోసం తెలంగాణ రాష్ట్రం నుండి ఎన్నుకోబడిన రెండు కళాశాలలో ఒకటైన గీతాంజలి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, చీర్యాలలో నేషనల్ స్టార్టాప్ డే లో భాగంగా ఉద్యమోత్సవ్-2025 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ గిరీష్ కుమార్ బాసిన్ అసిస్టెంట్ డైరెక్టర్, ఐఎసి ఎఐసిటిఇ, విచ్చేసి, ప్రారంభో పన్యాసం చేశారు. ఈ ఉద్యమోత్సవ్ ముఖ్య ఉద్దేశం పెట్టుబడిదారులు, విద్యార్థుల మధ్య వారధిగా ఉండి అంకుర్ సంస్థల ఏర్పాటుకు కృషి చేయడం. ఈ కార్యక్రమంలో డా మల్లారెడ్డి,ఐఐటి హెచ్ డా. సూర్యకుమార్,ఐఐటి హెచ్ కళాశాల చైర్మన్ శ్రీ రవీందర్ రెడ్డి,కళాశాల వైస్ చైర్మన్ ఆర్.హరిష్చంద్ర రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ఉదయ్ కుమార్ సుసర్ల, ప్రిన్సిపల్ డా. కె సాగర్, డా. నీరజరాణి, డా. బి నాగమణి, ఇతర ధ్యాపకులు, విద్యార్థులు మరియు ఇతర కళాశాల ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు

## దివంగత కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్





**ఖైరతాబాద్, జనవరి16 (నవభూమి ప్రతినిధి)-** దివంగత కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ సీనియర్ కాంగ్రెస్ నేత, కేంద్ర మాజీ మంత్రివర్యులు దివంగత కీ.శే ' జైపాల్ రెడ్డి' 83వ జయంతి సందర్భంగా గాంధీ భవన్ లో వారి చిత్రపటానికి ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ 'మెట్టు సాయికుమార్' పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ కుమార్ రావు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు,జిల్లా ఇన్చార్జి డాక్టర్ మల్లారెడ్డిని సంక్రాంతి రోజు కలిసిన భౌరంపేట్ బిజెపి నాయకులు

**నవభూమి/కుత్బుల్లాపూర్-** బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు జిల్లా ఇంచార్జి అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి ని సంక్రాతి సందర్భంగా వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బౌరంపేట్ బీజేపీ నాయకులు

## రూ.1కోటి 43లక్షలతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం- ఎంపి ఈటెల రాజేందర్



**నాగారం,జనవరి16,(నవభూమి న్యూస్):** నాగారం మున్సిపల్ పరిదిలోని రాంపల్లిలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1కోటి 43లక్షలతో నిర్మిస్తున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను గురువారం మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండారి మల్లేశ యాదవ్,వివిద వార్డ్ ల కౌన్సిలర్లు, కో-ఆప్షన్ మెంబర్స్, మున్సిపల్ అధికారులు, ఆరోగ్య శాఖ అదికారులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## రేషన్ కార్డుల దరఖాస్తులను పరిశీలించిన డిప్యూటి కమిషనర్ మల్లారెడ్డి





**కుత్బుల్లాపూర్ - జనవరి 16:(నవభూమి ప్రతినిధి)** గాజుల రామరం సర్కల్ పరిధీలోని ఆయా డివిజన్ లో రేషన్ కార్డు దరఖాస్తు లను ఇంటింటికి వేల్లి ఎంక్వీరీ చేసే కార్యక్రమంలో గాజులరామరం సర్కిల్ డిప్యూటి కమీషనర్ మాల్లారెడ్డి పాల్గొన్నారు. సర్కిల్ పరిధిలోని చింతల్, జగద్గిరిగుట్ట, గాజులరామరం,సూరారం డివిజన్ లో వచ్చిన రెషన్ కార్డు దరఖాస్తు లను పరిశీలించడానికి 18 టీమ్ లను వేయడం జరిగిందని డిప్యూటీ కమీషనర్ తెలిపారు.


## యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ దంపతులు



**కాప్రా,జనవరి16,(నవభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని పవిత్రమైన దేవాలయం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని గురువారం హైదరాబాద్ పట్టణ తొలి మేయర్ బొంతు రామ్మోహన్, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు

## ప్రజా అవసరాలకు అనుగుణంగా వరద నీటి కాలువ నిర్మాణంచేపట్టాలి

### కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**ఎల్ బి నగర్ నవభూమి ప్రతినిది-** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి నేడు ఎల్. బి. నగర్ జోనల్ కమీషనర్ హేమంతా కేశవ్ పాటిల్ తో,కలసి డివిజన్ లోని ఇంజాపూర్ రోడ్ జస్వాల్ ఫర్నిచర్ వద్ద ఉన్నటువంటి వరద నీ టీ కాలువ పరిశీలించారు. వరద నిట్టి కాలువకు కనెక్టివిటీ లేకపోవడం తో పరిసరాల్లో ఉన్నటువంటి పిటీ కాలనీ, గజ్జి పూలయ్య కాలనీ మరియు పరిసరాల కాలనీలు వర్ష కాలం లో ముంపునకు గురవుతున్నావని కార్పొరేటర్ జోనల్ కమీషనర్ హేమంతా పాటిల్ కు వివరించడం జరిగింది. అదేవిధంగా రోభోవు వర్ష కాలంలోపైన వీలైనంత త్వరగా ఇంజాపూర్ రోడ్ జస్వాల్ ఫర్నిచర్ వద్ద నుండి మునుగనూర్ కల్వర్టు వరకు వరద నీటి కాలువ నిర్మాణం చేపట్టాలని వారు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం లో డీసీ యాదయ్య గారు, డి ఇ, దామోదర్ గారు,ఈ ఈ, ఆశలత గారు, ఏ ఈ,హేము నగర్ వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్ బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను గారు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## రేషన్ కార్డు దరఖాస్తులను పరిశీలించిన కమిషనర్ సత్యనారాయణ





**కుత్బుల్లాపూర్ - జనవరి 16:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ . ఆదేశాలు ప్రకారం ఈరోజు అనగా16 తేదీ నుండి 18వ తేదీ వరకు, రేషన్ కార్డుల ఎంక్వయిరీ చేయాలని ఆదేశించినారు, మున్సిపాలిటీకి కులగనన సర్వే ఆధారంగా 849 దరఖాస్తులు రావడం జరిగింది, మున్సిపాలిటీలో ఉన్న 28 వార్డులలో ఈ సర్వేను మున్సిపల్ కమిషనర్ కే సత్యనారాయణ రావు ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఆఫీసర్ జి ప్రభాకర్, మున్సిపల్ ఇంజనీర్ సురేందర్ నాయక్ , రేషన్ కార్డు ఫీల్ ఎంక్వయిరీ ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## గురుస్వామిని సన్మానించిన టీపీసీసీ సభ్యులు నాగాసీతారాములు

**కొత్తగూడెం జనవరి 16 నవభూమి ప్రతినిధి:** రైటర్ బస్తీలోని ధర్మ శాస్త్రా ఆలయంలో కృష్ణమూర్తి గురుస్వామి ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు అయ్యప్ప స్వాములతో కలిసి పూజలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు దేవాలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా 50వ సారి అయ్యప్ప దీక్ష తీసుకున్న కృష్ణమూర్తి గురుస్వామిని ఘనంగా సన్మానించారు.

## 17నుంచి 25వరకు చిత్తా దేవి బ్రహ్మోత్సవాలు, 50 స్వర్ణోత్సవాలు



**కుత్బుల్లాపూర్ - జనవరి 16:(నవభూమి ప్రతినిధి)** ఈ నేల 17నుంచి 25వరకు గాజులు రామరం చిత్తారమ్మదేవి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆలయ కమిటి చైర్మన్ కూన అంతయ్య గౌడ్ తెలిపారు. 17,ను ఉదయం గణపతి పూజ, పుణ్య వచనాము,పంచగవ్య ప్రాచీన, దీక్ష దారుణం, మంటపారాదన, అగ్ని ప్రతిష్టాపణ,18,గవ్యాంతరం పూజలు, మూల మంత్రం జపం,అవాహియ దేవతాహెుమాలు, చండి హెూమం పూర్ణాహుతి, బలి ప్రదానం,బుత్విక్ సన్మానం, పూలఘటం, ఊరేగింపు, సాయంత్రం 5గంటలకు, గాజులు రామాపురం నుంచి చిత్తారమ్మదేవి ఆలయం వరకు,19 ,ఉదయం అభిషేకం,విజయదర్శనం,తంబ్రాలతో ఓడి బియ్యం, అమ్మవారి పూజలు ప్రారంభం, 11గంటలకు భోజనాలు తీస్తారు. 3గంటలకు ఊరేగింపు,గాజుల రామం నుంచి చిత్తారమ్మదేవి ఆలయం వరకు ఊరేగింపు పోడు వునా పోతరాజులనృత్యాలు, వినోద కార్యక్రమాలు నిర్వహిస్తారు. 20,ఉదయం 11గంటల కు రంగం దివ్య వాణి,2122,23,24తేదిలలో కుంకుమార్చన లు, కళ్యాణం మండపం,వద్ద జరుగును,25, ఉదయం అన్నదాన కార్యక్రమం జరుగుతుందని భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆలయం కమిటి చైర్మన్ అంతయ్యగౌడ్ కోరారు

## ఆహార భద్రత కార్డుల సర్వేను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా



**నాగారం,జనవరి16,(నవభూమి న్యూస్):** నాగారం మున్సిపాలిటీ పరిధి లోని 20 వార్డుల్లో గురువారం నుండి ప్రారంభించిన ఆహార భద్రత కార్డుల (రేషన్ కార్డు) వెరిఫికేషన్ ఇంటింటి సర్వే ను 17వ వార్డులో మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాధికా గుప్తా గారు పరిశీలించారు. రేషన్ కార్డుల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని నిర్ణీత గడువులోగా సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలన లో మున్సిపల్ కమిషనర్ యస్.భాస్కర్ రెడ్డి, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మున్సిపల్ యూనియన్ 4,వ మహాసభలకు హాజరు కావాలని మేయర్‌కు ఆహ్వానం

**కుత్బుల్లాపూర్ - జనవరి 16:(నవభూమి ప్రతినిధి)** మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్. ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు.ఈ సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ యూనియన్ 4వ మహాసభలు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరు కాగలరని ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు రవిచంద్రన్,ప్రధాన కార్యదర్శులు యేసురత్నం,జైపాల్ రెడ్డి , ఏఐటీయూసీ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్, రాములు, శ్రీనివాసులు, హరినాథ్, యాదయ్య,ఇతర ముఖ్య సభ్యులు పాల్గొన్నారు



## మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి స్మారక స్మృతి స్థలం వద్ద రాష్ట్ర ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి నివాళులు



**హైదరాబాద్ - జనవరి 16:(నవభూమి ప్రతినిధి)** కేంద్ర మాజీ మంత్రి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కీర్తిశేషులు జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా వారి స్మారక కేంద్రం స్మృతి స్థల్ వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి గారితో కలిసి నివాళులర్పించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ - జనవరి 16:(నవభూమి ప్రతినిధి)** కూకట్పల్లి, టెంపుల్ రోడ్డు అస్ బస్టాస్ కాలనీ లోని వెలసినటువంటి శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి వారి దేవాలయలో ఎం శ్రీనివాస్ స్వామి ఇరుముడి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని అయ్యప్ప స్వామి వారి ఆలయాన్ని దర్శించుకుని ఎం శ్రీనివాస్ స్వామికు పూలమాలవేసి శబరిమలై క్షేమంగా వెళ్లి రావాలని కోరుకోవడం జరిగింది.

## మైనారిటీస్ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో చేరుటకు దరఖాస్తు చేయాలి

### జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ

**ఖమ్మం కలెక్టరేట్,నవభూమి, జనవరి16:** తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా లోని ఏడు తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో చేరుటకు ఆన్లైన్ లో దరఖాస్తు సమర్పించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల ప్రక్రియ జనవరి 18 నుండి మొదలై ఫిబ్రవరి 28 వరకు ముగియనున్నదని, 5వ, 6వ, 7వ, 8వ తరగతులలో పాఠశాలల యందు, ఇంటర్మీడియేట్‌లో కళాశాలల యందు చేరగోరు అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు www.tmreistelangana.cgg.gov.in వెబ్ సైట్ నందు తమ దరఖాస్తు వివరాలు నమోదు చేసుకోవాలని, ఇందులో 75శాతం మైనారిటీస్ (ముస్లిమ్స్, క్రిస్టియన్స్, పార్సిస్, జైన్స్, సిక్కులు, బుద్ధిస్ట్స్), 25 శాతం నాన్ - మైనారిటీస్ ల కొరకు సీట్లు రిజర్వు చేయబడినట్లు, ప్రతి క్యాటగిరిలో అనాథలు, వికలాంగులు, వితంతువుల, సైనిక ఉద్యోగ/ విశ్రాంత ఉద్యోగుల పిల్లలకు 3 శాతం రిజర్వు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు ప్రిన్సిపల్స్, మైనారిటీ గురుకుల పాఠశాలలు వారిని సంప్రదించాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు కోసం సంక్షేమం కోసం పనిచేయాలి

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే





**కూకట్‌పల్లి, జనవరి 16 , (నవభూమి ప్రతినిధి) :** పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు కోసం వారి సమస్యల పరిష్కరణ కోసం వారి సంక్షేమం కోసం పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్ఎఫ్ స్థాపించిన నుండి ఇప్పటివరకు పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం డీఎస్ఎఫ్ వారు నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అభినందించారు. జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీ విద్యార్థి నేత, డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు, తెలంగాణ పాలిటెక్నిక్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఎరవెల్లి జగన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ముందు వరుసలో ఉండి కొట్లాడిన పాలిటెక్నిక్ విద్యార్థులు, తెలంగాణ వచ్చిన తర్వాత వారి సంక్షేమం కోసం వారి సమస్యల పరిష్కరణ కోసం డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ పనిచేస్తుందని తెలిపారు. విద్యార్థి సంఘం స్థాపించినది మొదలు ఇప్పటివరకు అనేక విజయాలు పోరాడి సాధించుకున్నవే అన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఒకటి లేదా రెండు సబ్జెక్టులు ఫెయిల్ అయిన వేలాదిమంది విద్యార్థులకు జీవితం నిస్తూ డిప్లొమా సర్టిఫికెట్ ఇచ్చేలా అవార్డు ఆఫ్ డిప్లొమా ను 2020లో పోరాడి సాధించిందన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిపోయిన సీట్లకు పోరాటం చేసి స్పాట్ అడ్మిషన్ పెట్టించడం జరిగిందన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం యూనివర్సిటీలలో బీటెక్ సీట్లు పెంపుకై పోరాడి సాధించిందన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇనిస్ట్రాంట్ పరీక్ష విధానంను పోరాడి సాధించిందన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్స్ ను పోరాటం చేసి సాధించిందన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర స్థాయి క్రీడలను నిర్వహించేందుకు కృషి చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, సుద్దాల మాజీ యువ సర్పంచ్ కచ్చకాయల బాల్ రెడ్డి, సుద్దాల మాజీ ఎంపీటీసీ ఎరవెల్లి రాజారావు అలియాస్ కామ్రేడ్ జనత రాజన్న, కాంగ్రెస్ యువ నాయకులు అవురం సురేష్ పటేల్, ఎరవెల్లి విజయ్ కుమార్, డిఎస్ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ ఇంచార్జ్ మాసం శ్యామ్, శతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ బొజ్జ రాకేష్ ముదిరాజ్, ఎంజీయూ ఇంచార్జ్ టేకుమల్ల ప్రదీప్ కుమార్, డిఎస్ఎఫ్ రాజన్న, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు నాగునూరి హరీష్ కుమార్, కాంగ్రెస్ జిల్లా మహిళ నాయకురాలు అరుణ పటేల్, మహ్మద్ సోహెల్, నాయకులు శివ కుమార్, అరవింద్, వంశీ, నీతిన్, సాయి కిరణ్, మాసం సల్మాన్, మనోహర్, పొన్నులు తదితరులు పాల్గొన్నారు

## ఆలయ కమిటీలు హిందూ ధర్మ పరిరక్షణకు ఉపయోగపడాలి

- కూకట్‌పల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్






**కూకట్‌పల్లి, జనవరి 16 , (నవభూమి ప్రతినిధి) :** ఆలయ కమిటీలు హిందూ ధర్మ పరిరక్షణకు, సమాజ సేవకు ఉపయోగపడాలని కూకట్ పల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి లోని ద్వాదశ జ్యోతిర్లింగ ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం భక్తుల మధ్య వైభవోపేతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ కమిటీ చైర్మన్ గొట్టిముక్కల నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు సురువు వెంకట్రావు, గంట విద్యాసాగర్, రంగా భాస్కర్ గౌడ్, కృష్ణ, ఏంబరి శ్రీకాంత్ ముదిరాజ్, శారద శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు కె గోపాల్ శర్మలను అభినందించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ ఆలయ కమిటీ సభ్యులు అభివృద్ధిలో ఎలాంటి రాజకీయాలకు తావు ఇవ్వవద్దని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ అభివృద్ధి కోసం రోజుకు 18 గంటలు పనిచేస్తున్నారన్నారు. విదేశీ పెట్టుబడుల కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సతీష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సాదు ప్రతాపరెడ్డి, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, కార్యకర్తలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు

## ప్రజా పాలనలో పథకాల అమలు తీరు పారదర్శకంగా ఉంటుంది

**నర్సాపూర్ నవభూమి:** ప్రజా పాలనలో దోపిడి విధానానికి స్వస్తి పలికి ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ఈనెల 26 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుడుతున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ స్పష్టం చేశారు. గురువారం నాడు జిల్లాలోని కొల్చారం మండలం పరిది రంగంపేటలో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి లతో కలిసి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో పాల్పడ్డ అవినీతి అక్రమాలకు తావు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేయాలని సదుద్దేశంతో జిల్లా అధికార యంత్రాంగానికి అర్హుల ఎంపిక విధానాన్ని ప్రభుత్వం అప్పగించిందని ఆయన పేర్కొన్నారు. 10 ఏళ్ల పాటు పరిపాలన చేసిన బిఆర్ఎస్ పార్టీ రైతులకు నిరుపేదల పేరిట పథకాలను ప్రవేశ పెడుతూ అక్రమంగా వేల కోట్లు సంపాదించు కున్నారని ఆరోపించారు. పార్టీల కతీతంగా అర్హులైన ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలలో రుణమాఫీ, అభయ హస్తం, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత విద్యుత్తు వంటి పథకాల అమలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేసి అమలుకు శ్రీకారం చుట్టడం అభినంద నియమన్నారు. పార్టీలకతీతంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ సేవ చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. అలాగే గత పది ఏళ్లలో నిరుపేదలను బిఆర్ ఏస్ పార్టీ గుర్తించకుండా విస్మరించిందని వ్యాఖ్యానించారు. రేవంతు ప్రజాపాలనలో రేషన్ కార్డుల మంజూరు తో పాటు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసం ప్రతి నియోజకవర్గంలో 20 నుండి 25 ఎకరాలలో యంగ్ ఇండియా..